| Published Date: | 20 Jul 2018 | Publication: | Sakshi (Telugu) |
|---|---|---|---|
| Edition: | Hyderabad | Page No: | 12 |
| MAV/CCM: | 42816/8.92 | Circulation: | 269903 |

# 1న టీసీఎస్ ఐటీ విజ్

సాక్షి, సిటీబ్యూరో: పాఠశాల విద్యార్థుల కోసం ప్రముఖ ఐటీ కంపెనీ టీసీఎస్ దేశ వ్యాప్తంగా నిర్వహించే ఐటీ విజ్ కాంటెస్ట్ నగరంలో వచ్చే నెల 1న నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కింగ్‌కోఠి రోడ్‌లోని భారతీయ విద్యాభవన్‌లో తలపెట్టే పోటీల్లో పాల్గొనడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 8 నుంచి 12వ తరగతి విద్యార్థులు అర్హులని వివరించారు. ప్రతి విద్యాసంస్థ తమ తరఫున ఇద్దరు చొప్పున గరిష్ఠంగా 10 టీమ్‌లను పంపవచ్చని సూచించారు. విద్యాసంస్థలు తమ ఎంట్రీలను ఈ నెల 25లోగా పంపించాలని, మరిన్ని వివరాల కోసం తమ వెబ్‌సైట్ www. tcsitwiz. com కు లాగిన్ కావాలని కోరారు.